## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. కడప జిల్లా మైదుకూరు మండలం పెద్ది శెట్టిపల్లిలో నివాసముంటున్న బలగని నాగప్రసాద్ భార్య సావిత్రి వీరు తమ 3వ పెళ్ళి రోజు శుభ సందర్భంగా ఆశ్రమంలో ఉంటున్న పెద్దలకు అన్నదానం చేసి, వారి ఆశీస్సులు తీసుకోవడం మంచిదని భావించి, మంచివిందు ఏర్పాటు చేయించి, వాటితో పాటు స్వీట్లు, పండ్లు పంచిపెట్టి కేక్ కటింగ్ చేశారు. ఆ తర్వాత ఆశ్రమంలోని పెద్దలందరికీ భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆశ్రమఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మవరం చంద్రబాబు నగర్ రోడ్ల సమస్యపై మంత్రి సత్వర స్పందన



ధర్మవరం, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

ధర్మవరం పట్టణంలోని చంద్రబాబు నగర్ ప్రాంతంలో వర్షం కారణంగా రోడ్ల దుస్థితి వెలుగులోకి వచ్చింది. వర్షపు నీరు నిల్వ ఉండటంతో రహదారులు మురికిగా, జారి పడేలా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ ప్రస్తావించారు. ఆ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించారు. ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ను మరియు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ గారిని అప్రమత్తం చేస్తూ, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలనే ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌తో కలిసి చంద్రబాబు నగర్‌లో రోడ్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమగ్రంగా గమనించి, తక్షణమే పరిష్కార పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ధర్మవరం ప్రజలు సమస్యలను ఎప్పుడైనా నేరుగా మంత్రి కార్యాలయానికి తెలియజేయవచ్చని, ప్రజల సంక్షేమమే మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రథమ కర్తవ్యమని హరీష్ బాబు భరోసా కల్పించారు.

## వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి



గుత్తి, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మారెప్ప మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు గుత్తిలోని కమ్యూనిటీ వైద్యశాల ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాలు.. నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న పెద్దవడుగూరు మండలం గుత్తి వెంకటాంపల్లి గ్రామానికి చెందిన మారెప్ప(60)ను కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం గుత్తిలోని సీహెచ్‌సీకి తీసుకొచ్చారు. ఆ సమయంలో జ్వర తీవ్రత మరింత ఎక్కువైంది. విషయాన్ని వైద్యులకు తెలిపినా వారు సకాలంలో స్పందించలేదు. ఈ క్రమంలో సాయంత్రం మారెప్ప మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబసభ్యులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ మారెప్ప మృతదేహంతో ఆస్పత్రిలోనే ఆందోళనకు దిగారు. ఆందోళనకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్ ప్రసాద్ మద్దతు పలికారు. సమాచారం తెలుసుకున్న అందుకున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు సురేష్, గౌతమ్, హెడ్ కానిస్టేబుల్ హనుమంతు తదితరులు ఆస్పత్రికి చేరుకుని మృతుడి భార్య రామాంజినమ్మ, కుమారుడు ఓబులరాజు, కుటుంబ సభ్యులు, బంధువులతో చర్చించారు. ఇక్కడికి రాకముందే మరో ఆస్పత్రిలో చికిత్స చేయించారని ఆస్పత్రి సూపరిండెండెంట్ డాక్టర్ యల్లప్ప తెలపడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యమే మారెప్ప మృతికి కారణమంటూ ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.




## రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



యాడికి, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు, రైతు శిక్షణ కేంద్రం అనంతపురం నుండి వ్యవసాయ అధికారి నరసింహులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ రైతులు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నుండి అలాగే వే-రుశనగ పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందన్నారు. నేల ఆరోగ్య పత్రం ఆధారంగా ఎరువులు వినియోగించుకుంటే రైతుకు పెట్టుబడులు మరియు పర్యావరణాన్ని రక్షించినవారు అవుతారన్నారు. రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో కొత్త వంగడాలు ఏవైనా వేయదలుచుకుంటే వ్యవసాయ అధికారికి తెలియజేస్తే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా తెప్పించి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంటలపై అవగాహన కల్పించే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి రజిత, గ్రామ వ్యవసాయ అధికారి రాంబాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా సమితి సభ్యునిగా ఎన్నికైన జూటూరు మహమ్మద్ రఫీ



యాడికి, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

భారత కమ్యూనిస్టు పార్టీ అనంతపురం జిల్లా సమితి సభ్యునిగా జూటూరు మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు. అనంతపురంలో జరిగిన జిల్లా మహాసభల్లో సిపిఐ పార్టీ నాయకత్వం జిల్లా సమితి సభ్యులుగా ఎంపిక చేశారు. జూటూరు మహమ్మద్ రఫీ కుటుంబం గత 35 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో కొనసాగుతూ ప్రస్తుతం సిపిఐ మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు, ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లా సమితి సభ్యులుగా నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలతో తాడిపత్రి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహమ్మద్ రఫీ పేర్కొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



యాడికి, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

యాడికి మండలంలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. గుత్తి డివిజన్ వ్యవసాయ సం-ˇయ సంచాలకులు వెంకట్రాముడు, యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. యాడికి మండల కేంద్రంలోని ఒక ఎరువుల దుకాణంలో ఎర-ువులను తనిఖీ చేసి అనుమతులు లేని ఏషియన్ బయోటిక్ కంపెనీ నవారా ఎరువును సీజ్ చేశారు దీని విలువ దాదాపు లక్ష అరవై తొమ్మిది వేల రూపాయలు ఉంటుందని వారు తెలిపారు, డీలర్లు ఎవరైనా కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తే అట్టి డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యూరియా రేటును ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేస్తామని తెలియజేశారు. అనంతరం రాయలచెరువులోని న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజ-ర్స్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. యాడికి మండలంలో డీలర్ల దగ్గర కావలసింత యూరియా ఉన్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## నార్పల మండలంలోని పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించండి
## అనంతపురం డిపోలో వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు



శింగనమల, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

నార్పల మండలంలోని దుగుమర్రి, నీళ్లు తోటి పల్లి, తుంపెర, గొల్లపల్లి, సిద్ధరాచర్ల, పప్పూరు, గడ్డం నాగేపల్లి, చామలూరు తదితర గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఉన్న బస్సులు వెళ్లడం లేదని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ టి ఓ రామాంజనేయులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమిల గిరి, సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ! నార్పల మండలంలోని వివిధ పల్లెలకు మంచి రోడ్డు సౌకర్యాలు ఉన్న విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు రావడానికి బస్సులు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సు రూట్లల్లో పల్లెలు ఉన్న బస్సు లేకపోవడంతో ఆటోలలో ప్రయాణించి మండల కేంద్రంలోని విద్యాసంస్థలకు వెళ్తున్నారు. దీంతో విద్యార్థులకు ప్రమాదాలు జరిగేటటువంటి పరిస్థితులు కూడా జరిగాయన్నారు. అలాగే కొంతమంది పేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులు రాకపోకలకు ఇంట్లో తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వకపోవడంతో పూర్తిగా చదువులు ఆపేసేటువంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ ఇంకా ఇప్పటికి తారు రోడ్డు సౌకర్యాలు ఉన్న బస్సులు ఆ గ్రామాలకి వెళ్లకపోవడం తీవ్ర విచారకరమన్నారు. అదేవిధంగా బస్సులు లేకపోవడం వల్లే కొంతమంది విద్యార్థులు విద్యకు దూ-రమయ్యేటువంటి పరిస్థితులు నెలకొన్నాయి అంటే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉండదు అని అన్నారు. ప్రభుత్వం ఉచిత బస్సుల కోసం ప్రస్తుతం బస్సుల్లో కొనుగోలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే నార్పల లోని వివిధ గ్రామాలకు బస్సు సర్వీసులు పునరుద్ధరించి విద్యార్థులకు ప్రయాణ బారాలని తగ్గించాలన్నారు

## విద్యుత్ చార్జీల నిలువ దోపిడీని ఆపాలి, ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి



కూడేరు, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

కూడేరు మండలంలోని మంగళవారం రోజున సిపిఎం పార్టీ ఆఫీసు నందు విద్యుత్ ఛార్జీల బారాలను ఆపాలని స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని సేకీ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టడం అని లోకేష్ బాబు కూటమి నేతలు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మాట తప్పింది సంవత్సర కాలంలో కరెంట్ బిల్లులు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. ట్రూ ఆఫ్ చార్జీలు సర్దుబాటు చార్జీల పేరుతో సంస్కరణలతో భాగంగా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోనుకున్నాయన్నారు. ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నది. అందులో భాగంగానే కూడేరు మండలంలోని గ్రామాలలో కూడా 1850 రూ-పాయలు చెల్లించి స్మార్ట్ మీటర్లు బిగించుకోవాలని బలవంతంగా కరెంటు ఆఫీస్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు అని వెంటనే స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీంసాబ్, మండల కమిటీ సభ్యులు మల్లికార్జున, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఉదిరిపికొండ, జల్లిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కూడేరు, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ, జల్లి పల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్యర్యం లో పొల%శీ% పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ గూర్చి అర్హత ఉన్న రైతులు 20 తేదీ లోపల నమోదు చేసుకోవాలని తెలియజేసారు పంట వేసిన ప్రతి రైతు క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలియజేశారు తరువాత వేరుశనగ కంది పంటల యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర అభ్యుదయ రైతులు వీరుపాక్షి, వీరభద్ర, శివ నరసయ్య, రాము, గందోడి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ బాలమ్మ, ఏవో నాగకృష్ణ కు ఘనంగా సన్మానం



ఆత్మకూరు , ఆగష్టు 19 ( అనంత ప్రభ )

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయం లో పనిచేస్తున్న ఏవో నాగ కిష్టయ్య, ఎమ్మార్వో ఓ కార్యాలయం లో డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బాలమ్మ ఇద్దరు అధికారుల ప్రభుత్వ పరిపాలన విభాగం పనితీరు లో బాగా రాణించినందున స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ అవార్డులను అందుకున్నందున పరిపాలన అధికారులకు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు ఆధ్వర్యంలో పూలహారాలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వరలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్, రాప్తాడు నియోజకవర్గం బీసీ సెల్ నాయకుడు కందుల ఓబులపతి, అక్కులన్న, దాసు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలపై దాడి కేసు నమోదు



కొత్తచెరువు, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

కొత్తచెరువు మండలంలోని అప్పలవాండ్లపల్లి గ్రామానికి చెందిన మూడవత్ తిప్పి బాయ్, వయసు 80 సంవత్సరాలు, భర్త లేట్ నారాయణ నాయక్ తో వారి ఎదురింటి వారైనా శాంతి భాయ్ ఆమె కొడుకు వెంకటేష్ నాయక్ గొడవ పెట్టుకుని ఆమె చేతి కర్రతోనే ఆమె తలకు శరీర భాగాలు కొట్టి రక్త, మూగ గాయాలు కలగజేసినారని రాబడిన ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది

## మా కష్టాలు తీర్చండి



అనంతపురం, ఆగష్టు 19 ( అనంత ప్రభ )

'మా కష్టాలు తీర్చండి' అంటూ 'పరిష్కార వేదిక'లో అధికారులకు ప్రజలు విన్నవించుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ వినోద్‌కుమార్‌తో పాటు జేసీ శివ్ నారాయణ్ శర్మ, డీఆర్ఓ ఎ.మలోల, ఎఫ్ఎస్ఓ జి.రామకృష్ణారెడ్డి తదితరులు అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 550 వినతులు అందాయి. కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ సమక్షించారు. అర్జీదారుల సమస్యను తెలుసుకుని వారు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలని ఆదేశించారు.

● భూమి తక్కువ చేసి ఆన్‌లైన్‌లో చూపిస్తున్నారని శింగనమలకు చెందిన విక్రమ్‌కుమార్ ఫిర్యాదు చేశాడు. నరసాపురం గ్రామం సర్వే నంబరు 242%-%2సీలో 2.50 ఎకరాలు, 242%-%2బీలో 2.50 ఎకరాలు ఉందని, ఆన్‌లైన్‌లో మాత్రం నాలుగు ఎకరాలే నమోదు చేశారని వాపోయాడు.

● ఇంటి స్థలం ఇచ్చినట్లుగా పట్టాఫారం ఇచ్చారని, అయితే అ౽ధికారులు స్థలం చూపలేదని అనంత పురంలోని రహమత్ నగర్‌కు చెందిన ఉదయభాను ఫిర్యాదు చేసింది. ఇంటి స్థలం చూపించడంతో పాటు పక్కా గృహం మంజూరు చేసి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరింది.

